

# వెచ్చటి వర్షం

వి. రాజారామ మోహనరావు

వర్షం వస్తే కొందరికి సంతోషంగా వుంటుంది....కొందరికి చిరాగ్గా ఉంటుంది. మరికొంతమందికి....

* * *

ఆ యింటిని....ఆ యింటిముందు పారే మురిక్కాలవని వేరు చేయటాని కన్నట్టు కట్టారు దాన్ని. నాలుగడుగులు పొడవు. మూడడుగులు వెడల్పువున్న ఆ అరుగు అప్పటికే సగం వొళ్ళు తడిపేసుకుంది.

ఎంత అరుగుమూలకి జరిగినా వర్షం జల్లు పాదాలమీద పడుతోంది. తడిపిన పాదాల మీదకి తన మాసిన లంగాని లాక్కోవాలని కాస్సేపు ప్రయత్నంచేసింది మల్లి. కదులు తుంటే చలి పెరిగింది తప్ప మరేం ప్రయో జనం కనిపించలేదు. ఒంటినంతా దగ్గరగా ముడిచేసుకుని మోకాళ్ళమీద తల ఆన్చుకుని వీధిలైటు వెలుగులో కనిపిస్తున్న వర్షం చినుకుల్ని చూస్తూ కూచుంది.

కుడిపాదం బాగా తడుస్తుంటే మరి కాస్త లోపలికి ముడుచుకుంది. అలా ముడుచు కోటంలో మోకాలికి కుడిరొమ్ము మెత్తగా వొత్తుకుంది.

తన వొళ్ళు తనకి తగలటమే అయినా ఆ స్పర్శ చిత్రంగావుంది మల్లికి. వయసు— వయసుతోపాటు పెరిగే వొళ్ళు ఆ కొత్త రకం బరువు ఏమిటో తెలియనంత అమాయ కత్వంలో లేదు మల్లి.

కానీ, తల్లీతోడు. నా అన్న వాళ్ళమధ్య నుంటే ఆ వయసు అనుభూతి ఎలా ఉండేదో యిప్పుడు మటుకు ఆ వయసంటే, ఆ కొత్త వొళ్ళంటే యిబ్బందిగా వుంది.

రాత్రి బసని మల్లి ఆ అరుగుమీదకి మార్చి రెండేళ్ళవుతోంది. అంతకుముందు పూళ్ళో ఎక్కడంటే అక్కడ తిరిగేది....ఏ చెట్టు నీడనో, ఏ అరుగు చాటునో ఏ అర మరిక లేకుండా పడుకునేది. అప్పుడు పసి తనం....ఆకలి అడుక్కోటం ..తింటం.... వొళ్ళుమరచి నిద్రపోవటం తప్ప మరో గొడ వుండేది కాదు.

తన వయసు పెరుగుతుంటే తనని వేటాడుతున్నట్టు అదనుకోసం చూసే జంతు వుల నీడ పసిగట్టింది మల్లి. అందుకే రాత్రి బసని వెతికి వెతికి యీ అరుగుమీదకి మార్చింది.

అరుగు చిన్నది....మరొకళ్ళు తన పక్కన మకాంవేసే ప్రమాదంలేదు. పెద్ద వీధి మొగలో వుంది....తెల్లవార్లు జన సంచారం వుంటుంది. ముఖ్యంగా వీధిలైటు దగ్గరుంది. వెలుగ్గా వుంటుంది. చీకటి జంతు వులు అంత తొందరగా రావు.

దానికితోడు ఆ యింట్లో ఎవరూ కాపరం వుంటున్నట్టు కనపడలేదు మల్లికి. పగటి పూటే ఏవో బళ్ళురావటం సరుకు తీసుకు రావటం. తీసికెళ్ళటం—దాన్ని గోడౌన్‌లా వాడుతున్నారు. అందువల్ల మల్లి రాకపోకల్ని అభ్యంతరపెట్టే వాళ్ళుకూడా లేకపోయారు. మల్లి కూర్చున్న అరుక్కి ఎదురుగా ఓ చిన్న గదివుంది. అదికూడా ఎప్పుడూ మూసేసే వుండేది. గత రెండు మూడు రోజులుగానే అందులో ఎవరో వుండటం మల్లి కంట బడింది.

మరీ తిండిలేక పస్తులున్నప్పుడు, బాగా తిండెక్కువై పొట్ట పగిలేలా తిన్నప్పుడు మల్లికి చిత్రమైన వూహలొచ్చేవి. అసలు తనెవరు....ఎందుకు తనిలా బతకటం.... ఆకలికి తింటం, పడుకోటం....యీ యిరుకు

అరుగుమీద యీ బతుకు....ఎన్నాళ్ళి అని రకరకాలుగా ఆలోచించేది, స ధానం దొరికే ప్రశ్నలు కావని తెలుసు ... యినా అలా అనిపించినప్పుడల్లా మరీ యి ందిగా వుండేది మల్లికి....తను కూచున్న చిన్న అరుగు మరీ చిన్నదై, తన ప్రపం మరీ కుంచించుకుపోయి తనని అన్నివేష నుంచి నొక్కేసి వూపిరి సలపకుండా చేస్త ట్టుం దేది. అలాంటప్పుడు రోడ్లవెంట చ్చిగా తిరిగేది. తనతోటివాళ్ళని చూసి, ళ్ళతో పోల్చుకుని అందరిలాగే నేనూ....ఆ తనకి తనే వచ్చచెప్పుకునేది.

ఒంట్లో బాగా నలతగా వుండి,అ అరుగు కదిలి ఎక్కడికీ వెళ్ళే వోపిక ప్పుడు మాత్రం అలాంటి ఆలోచనలొస్తే నరక యాతనగా వుండేది మల్లికి. ఎటూ గ్గలేక, మనసుని బాధపెట్టే ఆలోచనల్నించి తప్పిం చుకునే దారిలేక ఆ అరుగుమీదే మూల నుంచి యీ మూలకి, యీమ నుంచి ఆమూలకి అసహనంగా కదిలేది. నకున్న ఏకైక ఆస్తి చిన్నమూటని విప్పి దే పదే చూసుకునేది. ఎన్నిసార్లు చూసినా దులో వస్తువులవే....కట్టుకునే కొన్ని రుగుల గుడ్డలు....ఓ గిన్నె, ఓ గ్లాసు.. పాత దువ్వెన .... విరిగిన అద్దంపెంకు యివీ. వాటిని అలా చూస్తున్నకొద్దీ తిక మరీ ఎక్కువయ్యేది. ఏదో వొకటి చేసె య్యాలని. ఎలాగేనా ఆ యిరుకు బతుకునుం బైట పడాలని అనిపించేది మల్లికి. ఏం య్యాలో తోచక ఆ మూటలో వాటిని చిం పందర చేసేసేది.

పొద్దున్నించి వొళ్ళు సలపరం వుంది మల్లికి....మధ్యాన్నం వో రూపా ముంటే టీ కొని టీలో ముంచుకుని తిన యింది. నోరంతా ఏదోలా వుండి తిన బు కాలేదు. నగం రొట్టె అలాగే వుండి యింది. తర్వాత మరో రెండుసార్లు టీ గింది. కాస్సేపు కడుపులో బాగా వికారం అనిపిం చినా చీకటి పడేటప్పటికి కొంచం కుంది. తట్టుకోలేనంత నీరసంగా వుంటే రోజూ కన్నా తొందరగా అరుగుదగ్గర కొ చ్చింది. వస్తుంటేనే వర్షం మొదలైంది ఎంత తొందరగా నడిచినా కొంత తడిసి మల్లి. అరుగుమీద ఎంత ముడుచుకుని చున్నా. తనకున్న పాత గుడ్డలు ఎంత ప్పుకున్నా చలి వొదలటంలేదు. కాళీ కడ లోంచి, తడిసిన వెన్నులోంచి వొళ్ళంతా పాకి కుదిపే స్తోంది చలి మల్లిని....

వర్షం పెరుగుతోందే తప్ప తగ్గటంలేదు. అన్నిటితోపాటు ఆ అరుగూ కూడా తప్ప దన్నట్టు తడిసిపోతోంది. చలికి తట్టుకోలేని మల్లికి ఆ గోడమూల యింకా లోలోపలికి జరిగి తనకి వెచ్చగా యింత చోటిస్తే బావుణ్ణ నిపించింది.

ఆ యింటి ముందాగిన రిక్షాలోంచి ఒక తను దిగి గబుక్కుని మెట్లమీద కొచ్చాడు. ఓ నిముషం నిలబడి జేబులోంచి అగ్గిపెట్టె తీశాడు. అగ్గిపుల్ల వెలుగులో తాళంతీసి.... వెలుగుని పారేస్తూ మల్లిని కూడా చూశాడు.

చలికి గోడమూలకి బాగా కూరుకుపోయిన మల్లి ముడుచుకుపడుకున్న పిల్లిపిల్లలా కన పడింది.

అంతకుముందు రెండురోజులుగా, ఆ అరుక్కి ముందు గదిలో అతన్ని చూస్తుం డటం వల్ల పెద్దగా కంగారుపడలేదు మల్లి. కొంచం సద్దుకు కూచుంది.

గది తలుపు తీసుకుని అతను లోపలికి వెళ్ళి లాంతరు వెలిగించాడు. దగ్గరగావేసిన తలుపులోంచి కొద్దిగా దీపం వెలుగుకనిపి స్తుంటే అటువేపు చూస్తూ కూచుంది మల్లి.

లోపల అతను కదిలినప్పుడల్లా వెలుగూ కదులుతోంది. మరో పదినిముషాలకి అతను గదితలుపు పూర్తిగా తీశాడు. బట్టలు మార్చు కున్నట్టుంది....తెల్లటి లుంగీ, బనీను. వో సారి మెట్లదాకావచ్చి ఆకాశాన్ని చూశాడు.... తిరిగి లోపలికెళ్ళాడు .... తలుపువేశాడు .... మళ్ళీ తీశాడు....

ఇదంతా చూస్తుంటే మల్లికి కొద్దిగా అనుమానం వొచ్చింది. అనుమానంగానే అతనివేపు చూసింది....అప్పుడే తిరిగి అతను తలుపువేసేసుకోవటంవల్ల చూపు తిప్పుకుంది.

ఒంటరిగా వున్నప్పుడు తనచుట్టూ తారట్లాట్టం. వెకిలిగా నవ్వటం ... డబ్బు లిస్తాం రమ్మనమనటం....యివన్నీ అను భవంలో వున్నవే. తన యీడువాళ్ళు, తన కన్నా పెద్దవాళ్ళు అప్పుడప్పుడు యిలాంటి పనులు చేసి కడుపు నింపుకోటం మల్లికి తెలుసు. కారణం యిదని స్పష్టంగా తెలి యకపోయినా, అటువంటి వాటికి దూరంగా వుంటూ వచ్చింది యింతవరకూ. ఎవరేనా ఏ చీకట్లోనే నా వొంటిమీద చేయేస్తే కొంచెం జలదరింపు కలిగినా దానినిమించిన ఏవగింపు కలిగేది. ఏవగింపు కన్నా ఎక్కువ భయం వేసేది. భయంకరమైన మృగం ఏదో సాను నయంగా తనదగ్గర కొచ్చినట్టుండేది.

ఆకాశం రెండుసార్లు వెలుగ్గా మెరిసింది. పెరిగిన వర్షం చప్పుడుతోపాటు, యింటి ముందు పారే మురిక్కాలవలో నీళ్ళ చప్పుడూ పెరిగింది. పాదాల దగ్గర్నించి పాకిన అరుగుతడి తొడలవరకూ వచ్చి మల్లిలో మరికొంత వొణుకు పుట్టించింది. వొంట్లో నరనరం మొద్దెక్కిపోతున్నట్టు. కండలన్నీ బిగిసిపోతున్నట్టు వుంది మల్లికి. దవడలు, పళ్ళూ దడదడలాట్టం మొద లెట్టాయి.

తలుపు తీసిన చప్పుడైతే తల తిప్పింది మల్లి....మళ్ళీ అతనే. యీసారి మెట్లుదాటి వొచ్చాడు. వొచ్చి....

"బాగా చలేస్తోందా?" అన్నాడు.

మల్లేం మాట్లాడకపోటంతో వో నిముషం చూసి తిరిగి గదిలోకెళ్ళాడు. తలుపులు తీసి వెలుక్కి అడ్డంగా అటూ యిటూ పచార్లు మొదలెట్టాడు.

అతని పచార్లు, అతని ఆకలి గ్రహించి నట్టు చూస్తూ కూచుంది మల్లి. అరుగు దిగి ఆ స్థితిలో, ఆ వర్షంలో ఎక్కడికేనా వెళ్ళటం అన్నది మల్లి ఆలోచించలేక పోయింది.

మల్లి వొణకటం, యింకా మూలమూలకి సద్దుకోటం అటూ యిటూ తిరుగుతూ అతను చూస్తున్నాడు.

కాస్సేపు అలా తిరిగి తిరిగి మళ్ళీ బైట కొచ్చాడు. యీసారి యిందాకటి కంటే దగ్గ రగా వచ్చాడు.

"యిలా చలిలో వుంటే తెల్లారేటప్పటికి రోగం వచ్చి చచ్చిపోతావు. గదిలోకి రా.... కొంచం చలి తగ్గుతుంది...." అన్నాడు.

చచ్చిపోతావు అన్నమాట కన్నా, చలి తగ్గుతుందన్న మాటే బాగా వినపడింది మల్లికి. కాస్సేపు తటపటాయించినా మరో సారి అతను పిలిచేప్పటికి నెమ్మదిగా లేచి, తన మూట తీసుకుని అతని వెనకే గదిలోకి నడిచింది.

గుమ్మం దగ్గరే నిలబడి వొణుకుతున్న మల్లి తడి వొంటిని చూసి.... "ముందు వొళ్ళుతుడుచుకో." అన్నాడతను లుంగీ యిస్తూ. మూట కింద పెట్టి లుంగీ అందు కుంది.

"తలుపు వేసేయి. చలిగాలి తగ్గుతుంది" అన్నాడు.

అలాగే చేసింది.

తడిబట్ట విప్పేసి పొడిలుంగి చుట్టబె కునే టప్పటికి కొంతప్రాణం వొచ్చిం మల్లికి.

"ఏమేనా తింటావా...." అన్నాడతః

మల్లేం మాట్లాడలేదు. 'మా ట మధ్యాన్నం మిగిలిన బన్ వుంది .... తింటే'.... అనుకుంది.

ఈలోగా అతనే ప్లేట్‌లో యింత అన్న కూరావేసి యిచ్చాడు. అదితీసుకుని కి కూచోబోతుంటే చెయిపట్టుకుని తీసి కుర్చీమీద కూచో పెట్టాడు.

మల్లి ఆ అన్నం తింటుంటే, మచ్చి తున్న జంతువువేపు చూస్తున్నట్టు చూ కూచున్నాడు.

ఆ అన్నంలో సగం కూడా తిన పోయింది మల్లి. పళ్ళెం మూల పె తలుపుతీసి బయటికెళ్ళి చెయ్యి కడుక్కు చూడకూడదనుకుంటూనే యిందాకటి తను కూచున్న అరుగుమూలని చూసింది చీకటి, చలి గూడుకట్టుకున్న రాక్షసిలా అలాగేవుంది.

మల్లి తిరిగి లోపలికొచ్చి తలుపేసేసరి చాలా అసహనంగా గడిపాడతను.

ఆ తర్వాత మల్లి ఆ గదిలోవున్న మంచంమీదకి చేరటానికి ఎంతోసేపు లేదు. మల్లివున్న మంచం దగ్గరికొ అతను దీపాన్ని బాగా తగ్గించాడు.

మంచం పక్కనే కొద్దిగా తెరిచ కిటికీలోంచి బైట కురుస్తున్న వర్షం స్తోంది. రిక్షాలో వస్తూ చీదర చీదరగాన వర్షాన్ని తిట్టుకున్న తను... 'వర్షం బావుంది....' అనుకున్నాడు మల్లి ఒళ్ళు నగ్నంగా తనకి తగులుతుంటే....

మల్లికి బాగానేవుంది.... అంతవరకు పూర్తిగా మొద్దెక్కిపోయిన వొళ్ళు వే అవుతుంటే....

కానీ.... యిద్దరిలో ఎవరికీ తృప్తిగా

ఏదో కూడనిపని తప్పనిసరిగా న్నట్టు.... తనది కాని దాన్ని మోస దోచుకుంటున్నట్టు.... దొంగతనం చేస

వాడిలా మల్లిని ముట్టుకున్నాడు.

మీదపడి పులి తినేస్తుంటే ఆమాయ కంగా, అసహాయంగా, భయం చచ్చిపోయిన ఎరవేసిన మేకలా ఆ దొంగతనం చూస్తూ పడుకుంది మల్లి.

తనలో వున్న తటపటాయింపుని, మన సత్వాన్ని పూర్తిగా చంపేసుకున్నాక... నెలకి అరవై రూపాయల ఆ గౌడౌను గుమాస్తా ఎన్నో నాళ్ళుగా ఆడవాంటి పొందుకోసం తహ తహలాడుతున్న అతను పూర్తిగా జంతువులా మారాలని ప్రయత్నం చేశాడు.

పొద్దున్నుంచీ మల్లి వొంటి లోపల లున్న జ్వరం ఆ వొంటికి మరింత వేడి నిచ్చింది.

మల్లి ముఖంవేపు చూడలేక.... కిటికీ లోంచి బైటకి చూస్తూ.... "వర్షం.... వర్షం ఎంత వెచ్చగావుంది. వెచ్చదనం ఎంత బావుంది" అనుకున్నాడు మల్లి జ్వరం వొంటికి మరీ దగ్గరవుతూ....

కాస్సేపటికి మల్లికి చెమటలుపోశాయి. దుప్పటీ వొంటినిండుగా కప్పుకు పడుకుంది. అతను తన పక్కనుంచి లేచి నిలబడితే గబుక్కుని ఓ అనుమానం వొచ్చింది. ఆ అనుమానంతో తిరిగి వొళ్ళంతా వొక్కసారి వొణికింది మల్లికి.

అలా అనుమానంగానే అతని వేపు చూసింది.

మల్లి ఎదురుచూసినట్టు అతనేం అన లేదు. మరో పదినిముషాలకి తిరిగి మల్లి పక్కనే పడుకున్నాడు.

మళ్ళీ అరుగుమీదకి, ఆ చలి నరకంలోకి వెళ్ళిపొమ్మంటాడేమోనని భయపడిన మల్లి గట్టిగా వూపిరి పీల్చుకుంది.

పక్కనే అతను అలా పడుకున్నా, తను కన్నెతనంనుంచి ఫ్రీగా మారినా మల్లికేం అనిపించలేదు. ఒళ్ళు పొందిన స్పర్శ, వుద్రేకం తెలిశాయి తప్ప ... మనసుకి. ఆ ముష్టి మనసుకి.... ఆడదాని జీవితంలో మొదటిసారి కలగాల్సిన ఆ స్పందనేం కలగ లేదు.

* * *

మర్నాడు మామూలుగానే తెల్లవారింది. తెల తెలవారుతుండగా మల్లి బయట కొచ్చింది....

ఈ విషయం ఆ అరుగు ముందునుంచి తిరిగే వాళ్ళకేకాదు. ఆ వూళ్ళోనే ఎవరికీ తెలిసే అవకాశంలేదు.

ఎవరికి తెలిసినా పెద్దగా ఎవరూ అను కునేదేంలేదు.

"ముష్టిది ఎల్లకాలం పతివ్రతగా వుంటుందా.... లేకపోతే సంసారం చేస్తుందా .... యిందులో పెద్ద ఏముంది లెద్దురూ...." అనుకుంటారు.

తన కన్నెతనాన్ని బరువుగా భావిస్తూ, తట్టుకోలేని చలినుంచి పారిపోటాని కన్నట్టు ఏదో వ్యాపారంలా ఫ్రీగా మారిన మల్లి నెమ్మదిగా అరుగుచేరింది.

ఆరోగ్యమైన మనసుతో విందుగా పొందాల్సిన అనుభవాన్ని ఏదో కష్టమైన దొంగతనంలా పొందిన అతను.... చల్లటి హాయైన వర్షంలో కృత్రిమంగా వెచ్చదనాన్ని పొందిన అతను గది తలుపు వేసేసు కున్నాడు.

చాలామందికి పెద్ద ఘోరాలుగా కనిపిం చని యిలాంటివి చూట్టం తనకి అలవాటే నన్నట్టు వెచ్చటి కన్నీటిలా వర్షం కురుస్తూనే వుంది.

* * *

వర్షం వస్తే కొందరికి సంతోషంగా వుంటుంది .... కొందరికి యిబ్బందిగా వుంటుంది.... కానీ ఘోరం జరుగుతున్నట్టు మటుకు ఎవరికీ వుండదు.

